

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 05 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 06, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగుళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# కబ్జాదారుల లిస్టు కరెక్టేనా..!





భూకబ్జాదారులపై కఠిన చర్యలకు రంగం సిద్ధమవుతుందా

లిస్టుల విచారణలో పారదర్శకత ఉందా!

కేయూ భూములు కబ్జా చేసిన భూకబ్జాదారుల పేర్లు లిస్టులో ఉన్నాయా

భద్రకాళి ఆలయ భూములు కబ్జా చేసిన వాళ్ల పేర్లు లిస్టులో ఉన్నాయా

భూకబ్జాలకు సహకరిస్తున్న పోలీస్ రెవెన్యూ మున్సిపల్ అధికారుల పేర్ల జాబితా ఎక్కడ

కబ్జాదారులపై కనికరం చూపిస్తే తీవ్ర ప్రమాదాలు సంభవిస్తున్నాయి

నకిలీ పత్రాలు సృష్టిస్తూ సామాన్యులను వేధిస్తున్నారు

అధికార పార్టీ అండతో విస్తృత కబ్జాలు సాగుతున్నాయి

రాష్ట్ర పోలీస్ బాస్ సూచనతో రంగంలోనికి దిగిన వరంగల్ సిపి

వరంగల్ ట్రైసిటీలో కబ్జారాయులపై కఠిన నిఘా

150 మంది ప్రభావశీలుల ఫైనల్ లిస్ట్ రెడీ పోలీసుల ఇంటలిజెన్స్ స్పెషల్ మానిటరింగ్ ప్రారంభం : డాక్టర్ బరిగెల శివ





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

భూ కబ్జాదారులను కనికరించడం చాలా ప్రమాదమని డాక్టర్ బరిగెల శివ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు చేపట్టే విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా భూకబ్జాదారుల జాబితాను ఇంటెలిజెన్స్, ఎస్బి,పోలీస్ శాఖలు సిద్ధపరుస్తున్నట్లుగా విశ్వాస సమాచారాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన ప్రధాన భూకబ్జాలలో కాకతీయ విశ్వ విద్యాలయ భూములు కబ్జాలు చేయబడిన విధానం,భద్రకాళి ఆలయ భూములు కబ్జాలు చేయబడిన విధానం,చెరువు శిఖం భూములు, నాల భూములు ప్రభుత్వ భూములు దేవాదాయ శాఖ అటవీ శాఖ భూములు కబ్జాలు చేయబడిన విధానం నేటికీ వెలుగులోనికి రాకుండా కబ్జాదారులు నకిలీ రాజకీయ అవతారం ఎత్తి ప్రభుత్వాన్ని పోలీస్ శాఖను కండ్లు కప్పుతూ రెవెన్యూ మున్సిపల్ శాఖల ప్రోత్సాహంతో యదేచ్ఛగా కబ్జాలు నిర్వహిస్తున్నారని అలాంటి వాళ్ళ జాబితాను మొదటి లిస్టులో సిద్ధపరచుటకు పోలీసు అధికారులు ప్రత్యేక సమాచారాన్ని సేకరించాలన్నారు. చాలా చోట్ల స్టేషన్లకు సంబంధించిన అధికారులు ఒరిజినల్ భూకబ్జాదారుల పేర్లను పోలీస్ ఉన్నత అధికారులకు తెలియజేయకుండా ఉంచుతున్నారని దానివల్ల కబ్జాల ప్రభావం పెరిగిపోతుందన్నారు. భూ కబ్జాదారులే కబ్జాలు చేస్తుండడం కాకుండా క్రూరంగా కబ్జాలు చేస్తున్న భూకబ్జాదారులకు సహకరిస్తున్న ప్రతి ప్రభుత్వ అధికారి భూకబ్జాలలో పాత్రధారులుగా నిలుస్తున్నారని తెలియజేశారు. బినామీ వ్యక్తులపై భూముల రిజిస్ట్రేషన్ చేయిస్తూ కబ్జాలకు పాల్పడుతున్న భూకబ్జాదారులు

- మిగతా 2లో..

# ఆకాశమంత పరిజ్ఞానవంతుడు అంబేద్కర్

నేడు అంబేద్కర్ వర్ధంతి

అసాధారణ ప్రతిబావంతుని ఆరాధించు కోవాలి

ప్రపంచం గర్వించే పుస్తకాలలో భారత రాజ్యాంగం మొదటిది

రాజ్యాలు మార్చబడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిందే

ప్రపంచ దేశ పునఃనిర్మాణాలలో కీలక పాత్ర పోషిస్తున్న భారత రాజ్యాంగం

అంబేద్కర్ ఆశయం కన్నా గొప్ప లక్ష్యం దేశంలో ఏది లేదు

స్వార్ధ నిస్వార్థాలను పక్కనపెట్టి ముక్తకంఠంతో భారత రాజ్యాంగాన్ని జపిద్దాం : డాక్టర్ బరిగెల శివ



7

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా



ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా

నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత

నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది

నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు



**వరంగల్,డిసెంబర్5(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో

- మిగతా 2లో..



# ఓయూలో అమరుడు ఈశ్వర చారికి ఘన నివాళి



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు అమలు చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న అమరుడు సాయి ఈశ్వర చారికి ఉస్మానియా యూనివర్సిటీలో బిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్ని విద్యార్థి సంఘాలు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలంటూ బిసి విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. కుటుంబానికి కోటి రూపాయల ఆర్థికసహాయం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కత్తి వీరన్న డిమాండ్ చేశారు. ఈశ్వర చారి త్యాగం వృథా కాకూడదని, బిసి బిల్లును రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని విద్యార్థి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బిసి సమాజం, విద్యార్థి విభాగాలు, తెలంగాణ ప్రజలు ఈశ్వర లక్ష్యాల సాధన కోసం ఒకటై ఉద్యమించాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమనబోయిన సైదులు యాదవ్, పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నరసింహ, అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, బిసి విద్యార్థి జేఏసీ వైస్ చైర్మన్ బారి అశోక్ కుమార్, నామ సైదులు (హంస ఓయూ అధ్యక్షుడు), బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, ఎఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ఉదయ్, మాల స్టూడెంట్స్ జేఏసీ నాయకుడు రాహుల్ రావు, విద్యార్థి జేఏసీ అధికార ప్రతినిధి నూకల మధు యాదవ్,విద్యార్థి నాయకులు కరణ్ మహేష్, శివ, శేఖర్, నగేష్, పార్థివ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

### కీలక నేతల సమూహంగా కాంగ్రెస్‌లో చేరిక



**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

రాయపర్తి మండల రాజకీయాలు పెద్ద మలుపు తిరిగాయి.కొలనపల్లి PACS చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానికంగా రాజకీయ సందడి రేపింది. హైదరాబాద్‌లో జరిగిన చేరిక కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి గారికి కాంగ్రెస్ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు.బీఆర్ఎస్ నుండి కీలక బృందం పూర్తిగా కాంగ్రెస్ వైపు వెంకట్ రెడ్డి గారితో పాటు కొండూరు, కొలనపల్లి గ్రామాలకు చెందిన పలువురు కీలక రాజకీయ నాయకులు కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి నేరెళ్లి మహేష్ గ్రామ పెద్దలు కొమ్ము కుమారస్వామి యూత్ ప్రధాన కార్యదర్శి హరీష్ జిట్టబోయిన సాంబరాజు శీల మహేష్ పూస రాజేష్ రియాజ్,యాకూబ్ పాషా కొమ్ము రాజు వంటి గ్రామస్థాయిలో ప్రభావశీల నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# దామెరలో దుమ్మురేపుతున్న పద్మాచేరాలు ప్రచారం కత్తెర గుర్తుకే జనం మొగ్గు

**ఎల్కతుర్తి, 5 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

దామెర గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న మంకని పద్మ చేరాలుకు ప్రచారం ఊపందుకుంది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఆమెకు నీరాజనం పలుకుతూ మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రచారంలో మాట్లాడిన మంకని పద్మ చేరాలు మాట్లాడుతూ ం గ్రామం అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ బలపరిచిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి. గ్రామాన్ని మరింత అభివృద్ధి దశలోకి తీసుకెళ్లడం నా లక్ష్యం. రోడ్లు, మురికికాలువలు, తాగునీరు సమస్యల పరిష్కారం, గ్రామ పాఠశాలలో మెరుగైన విద్యా వాతావరణం ఏర్పాటు చేసి దామెరను సస్యశ్యామలంగా మలుస్తాను, అని తెలిపారు. ప్రజలు ఒక్క అవకాశాన్ని ఇవ్వాలని, చేస్తున్న విన్నపాన్ని గ్రామస్తులు శ్రద్ధగా వింటున్నట్లు కనిపించింది. ఓటు వేసి గెలిపిస్తే గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాను అని ఆమె ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి, మాజీ అధ్యక్షులు భాపురావు, రవీందర్ రెడ్డి, శంకర్, మహిపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు రాజు యాదవ్, అలాగే సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఉత్సాహం నింపారు.



# కబ్జాదారుల లిస్టు కరెక్టేనా !

మొదటి పేజీ తరువాయి

ఒకవైపు సమాజాన్ని శాసిస్తూ కబ్జాల నిర్వహిస్తుండగా,సొంత పేర్లపై కబ్జాలు నిర్వహిస్తూ కుటుంబ సభ్యులపై నకిలీ పత్రాలు సృష్టించుకుని భూకబ్జాలకు పాల్పడుతున్న మరో భూకబ్జా మూఠాలు వరంగల్ భూకబ్జాలను శాసిస్తున్నారని ఒక్కానించి చెప్పారు.ప్రతి స్టేషన్లో భూకబ్జాలపై వస్తున్న ఫిర్యాదులను పసిగడుతున్న పోలీస్ అధికారులు కబ్జాల తీరు పెరిగిపోతుండడంతో పాటు సామాన్య బాధితులు భూకబ్జాలను తట్టుకోలేక భూ కబ్జాదారుల పలుకుబడి ముందు నిలబడలేక ఎన్నో మానసిక వేదనను అనుభవిస్తుండగా తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి డిజిపి శివధర్ రెడ్డి ఐపీఎస్ వరంగల్ నిర్వహించబడుతున్న భూకబ్జాలపై ప్రత్యేకమైన నజర్ వేయడమే కాకుండా 20 సంవత్సరాలుగా భూకబ్జాలకు పాల్పడుతూ నేరస్తులుగా ఉన్న వాళ్ళ జాబితాను సిద్ధపరచడం కోసం వరంగల్ పోలీస్ శాఖను అయత్త పరిచినట్లుగా విశ్వసనీయ సమాచారం అన్నారు.రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ట్రైసిటీలోని భూకబ్జాదారుల కదలికలను కొంతకాలంగా కబ్జాలు నిర్వహించబడుతున్న తీరు తెన్నులను పసిగట్టి కబ్జాదారులపై ప్రత్యేకమైన నజరు వేయడమే కాకుండా స్టేషన్ల వారీగా భూకబ్జాలకు పాల్పడుతున్న భూకబ్జాదారుల జాబితాలను సిద్ధపరచడం కోసం స్టేషన్ల అధికారులతో సంబంధం లేకుండా ఇంటలిజెన్స్ ఎస్బిఐ శాఖలకు సంబంధించిన పోలీస్ అధికార సిబ్బందిని ఉపయోగించి ఇప్పటికే సుమారుగా 300 మంది జాబితాలతో కూడిన కబ్జాదారుల వివరాలను సేకరించినట్లు విశ్వాసనీయంగా తెలియవస్తుందన్నారు. దానితోపాటు కబ్జాదారులకు ఆయా ప్రాంతాలవారీగా పూర్తిగా సహకారం అందిస్తున్న రాజకీయ నాయకుల పేర్లతో పాటు పోలీస్ రెవెన్యూ మున్సిపల్ అధికారుల పేర్లను కూడా సేకరిస్తున్నట్లు విశ్వాసనీయంగా తెలియవస్తుందన్నారు.అధికార సహకారంతో కబ్జాల నిర్వహిస్తున్న భూకబ్జాదారుల జాబితాలపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తున్న జాబితాలను సిద్ధపరుస్తున్న ప్రత్యేక పోలీస్ బృందాలు అలాంటి వాళ్లను మొదటి జాబితాలో చేరుస్తూ 150 మంది భూకబ్జాదారుల పేర్లను ఇప్పటికే సిద్ధపరచినట్లు విశ్వాసనీయంగా తెలుస్తుందన్నారు. వరంగల్ మహా నగరాన్ని భూకబ్జాల నిలయంగా మార్చి కాకతీయులనాటి ఓరుగల్లు పేరును కబ్జాల మయంగా మారుస్తున్న భూకబ్జాదారుల భరతం పట్టాల్సిందే అంటూ ఇటూ ప్రభుత్వం అటు పోలీస్ శాఖ విస్తృతమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్న విధానం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సాధారణ ప్రజలకు రక్షణగా నిలవబోతుందని ఆశా బావ వ్యక్తం చేశారు.ఎక్కువగా మునిసిపల్ రెవెన్యూ పోలీస్ అధికారుల సహకారంతో కబ్జాలు నిర్వహించబడుతున్న భూములే ఎక్కువగా ఉన్నాయని వాటిలో గతంలో పాటు ప్రస్తుతము భూకబ్జాలలో తలదూరుస్తున్న పోలీసు అధికారుల జాబితాను కూడా సిద్ధపరుస్తున్నట్లు రహస్య సమాచారం అన్నారు.ఉద్యోగ ధర్మానికి విరుద్ధంగా అధికారుల కన్నులుగప్పి కబ్జాదారులకు సహకరిస్తూ ఆదాయానికి మించిన ఆస్తులను సంపాదిస్తున్న పోలీస్ రెవెన్యూ మున్సిపల్ అధికారుల జాబితాలను ఇప్పటికే సిద్ధపరచినట్లు వాళ్లలో మూడు శాఖలకు సంబంధించిన అధికారులు ఒకరిని మించి మరొకరు ఆస్తులు పోగు చేసుకున్నట్లుగా ప్రభుత్వం దృష్టికి రావడంతో ప్రజాప్రతినిధులు నాయకులు ఆయా శాఖల అధికారులతో సంబంధం లేకుండా నేరుగా నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్ గా పేర్గాంచిన రాష్ట్ర డిజిపిని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ పై ప్రత్యేక దృష్టి సారించే విధంగా చూచనాభిప్రా యమైన సమాచారాన్ని అందించడంతో రాష్ట్ర పోలీస్ బాస్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ బాస్ తక్షణమే రంగంలోకి దిగి కబ్జాదారుల జాబితాను కబ్జాదారులకు సహకరిస్తున్న అధికార శాఖల అధికారుల జాబితాలను రహస్యంగా పసిగడుతూ సేకరిస్తూ ప్రభుత్వానికి రాష్ట్ర పోలీస్ శాఖ కార్యాలయానికి నివేదిక జాబితాతో కూడిన సమాచారాన్ని పంపించుటకు దానితోపాటు భూకబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోబోతున్నట్లు రంగం సిద్ధమవుతున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారన్నారు.హద్దు పద్దు లేకుండా నిర్వహించబడుతున్న భూకబ్జాలతో సాధారణ ప్రజలు దిక్కు మొక్కు లేకుండా భయాందోళనల మధ్య బ్రతకాల్సిన పరిస్థితిలను గమనించిన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నపాటగా భూకబ్జాలను కట్టడి చేయాలంటే ప్రధాన మార్గాలను సిద్ధపరచడమే తప్ప ప్రత్యామ్నాయ మార్గం లేదని గుర్తెరిగి కఠినంగా వ్యవహరించడం కోసం అన్ని విధాల విచారణలు చేపడుతున్నారని.ఇందులో ప్రధానంగా ప్రభుత్వ విద్యా సంస్థల భూములు ఆలయ భూములు కబ్జాలు చేసిన వ్యక్తులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదనే విధంగా అసలైన జాబితాను సిద్ధపరచడం కోసం లోతైన విచారణతో కూడిన ఆధారాలను సేకరిస్తున్నారన్నారు. ఒక్క భూకబ్జాలను కట్టడి చేయగలిగితే ఉమ్మడి వరంగల్ జిల్లాకు పూర్వపు వైభవం వచ్చి తీరుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు.

# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా

మొదటి పేజీ తరువాయి

భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క–సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహరావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే పక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# టెర్రస్‌పై గంజాయి మొక్కల పెంపకం

### ఇద్దరు బీహారీలను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,డిసెంబర్5(జై భీమ్ న్యూస్):**



టెర్రస్‌పై గంజాయి పెంచుతున్న ఇద్దరు బీహారీ వాసులను పోలీసులు అరెస్ట్ చేశారు. మలక్ పేట్ గంజ్ మిషన్ మార్కెట్లో ఒక భవనం టెర్రస్ పై బీహార్ కి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయి మొక్కలను పెంచుతూ శుక్రవారం హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందికి పట్టుబడ్డారు. మహబూబ్ మాన్షన్ మార్కెట్ భవనంలో కింద మొత్తం మార్కెట్ షాపులుగా ఉన్నాయి. పైన టెర్రస్ లో బీహార్ కు చెందినటువంటి లవకుశ, బీమ్లేష్ అనే ఇద్దరు అద్దెకు ఉంటున్నారు. టెర్రస్ పై గత ఆరు నెలలుగా గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని ఏపుగా పెరిగిన అనంతరం గంజాయిగా మార్చి అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. టెర్రస్ పై గంజాయి మొక్కలు పెంచుతున్నారనే సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది కలిసి టెర్రస్ పై దాడి నిర్వహించారు.ఈ దాడిలో మూడు నుంచి 6 మీటర్ల ఎత్తులో పెరిగినటువంటి ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మొక్కలతో పాటు 55 గ్రాముల ఎండు గంజాయి రెండు సెల్‌ఫోన్‌లతో నిందితులను అరెస్ట్ చేశారు. ఈ గంజాయి చెట్ల నుంచి సుమారు 10 కిలో కేజీల గంజాయి దిగుబడిగా వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అంచనాలు వేశారు. నిందితులను గంజాయి మొక్కలను కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

# హిడ్మాను విజయవాడలో పట్టుకెళ్ళి కాల్చారు

### కలప వ్యాపారులే సమాచారం ఇచ్చారు
### దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు
### వికల్ప్ పేరుతో మరో లేఖ విడుదల

**విశాఖపట్టణం,డిసెంబర్5(జై భీమ్ న్యూస్):**




మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి వికల్ప్ పేరుతో మరో సంచలన లేఖ విడుదల చేసింది. ఇటీవల పోలీసులు హిడ్మాను ఎన్‌కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. హిడ్మా ఆచూకీ గురించి దేవ్‌జీ పోలీసులకు చెప్పి ఉంటారనే వార్తలు పార్టీ ఖండించింది. 'దేవ్ జీతో పాటు మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు.. లొంగిపోవటానికి వారు ఎలాంటి ఒప్పందము కుదుర్చుకోలేదు.. హిడ్మా సమాచారాన్ని దేవ్ జీ పోలీసులకు చెప్పాడు అనేది పూర్తిగా అవాస్తవం.. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులే కారణం.. అడవి నుంచి బయటికి వచ్చిన కోసాల్ అనే వ్యక్తి హిడ్మా హత్యకు ప్రధాన కారణం.. విజయవాడకు చెందిన కలప వ్యాపారితోపాటు ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ కారకులు.. అక్టోబర్ 27న చికిత్స కోసం కలప వ్యాపారి ద్వారా హిడ్మా విజయవాడకు వెళ్ళాడు.. ఆ సమాచారాన్ని పోలీసులకు చేరవేయడంతోనే 13 మందిని పట్టుకొని హత్య చేశారు.. హత్యను కప్పిపుచ్చేందుకు మారేడుమల్లి రంపచోడవరం ఎన్కౌంటర్లు కట్టు కథ అల్లారు.. హిడ్మా హత్య ఒక ఏపీ పోలీసులు చేసిన ఆపరేషన్ కాదు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్ ఇది.. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని శపథం చేస్తున్నాం..' అని లేఖలో పేర్కొన్నారు.

# “కవిత రేపటి తెలంగాణ రాష్ట్ర భవిత”

**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ వ్యాఖ్యలు**

**హైద్రాబాద్, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

బిఆర్ఎస్‌లో ఇటీవలి పరిణామాలు, ఎమ్మెల్సీ కవితపై జరుగుతున్న విమర్శలు, కుట్రలు, రాజకీయ దాడుల నేపథ్యంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ తీవ్ర ప్రతిస్పందన వ్యక్తం చేశారు. మహాభారతం, రామాయణం, మను స్మృతి ఉదాహరణలను ప్రస్తావిస్తూ, ఒక మహిళా నాయకురాలిపై జరుగుతున్న అన్యాయాలు తెలంగాణ రాజకీయాల్లో మహిళలను అణచివేయాలనే ధోరణిని ప్రతిబింబిస్తున్నాయని వ్యాఖ్యానించారు. పార్టీకి రెండుదశాబ్దాలుగా అండగా నిలిచిన కవితను కొందరు కుట్రదారులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం నాయకత్వం నుండి, కుటుంబ బంధాల నుండి పరోక్షంగా దూరం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రస్తుతం ఒకే వ్యక్తి ఆధీనంలోకి వెళ్లిపోయిందనే అభిప్రాయం వ్యక్తపరుస్తూ, ఆ నియంత్రణ వల్లే పార్టీ అంతర్గత వ్యవస్థ దెబ్బతిందని విమర్శించారు. కవిత ప్రజల్లోకి వెళ్లి మాట్లాడుతున్న తీరు కుట్రదారులకు భయం కలిగిస్తోందని, అందుకే సోషల్ మీడియా ద్వారా పేట్టుబడులు పెట్టి ఆమెపై సమన్వయంతో దాడులు జరుపుతున్నారని ఆయన తెలిపారు. ఒక మహిళ అనే గౌరవం కూడా పాటించకుండా జరుగుతున్న అసహ్యకర ప్రవర్తన ప్రజల్లో ఆగ్రహాన్ని పెంచుతోందని పేర్కొన్నారు. కవిత పార్టీ వ్యతిరేకంగా పనిచేసిందన్న ఆరోపణలు అసత్యమని, ఆమె చేసిన విమర్శలు మాత్రం పార్టీ లోపలి ప్రజాస్వామ్యం లేకపోవడానికే ఆధారంగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ వైఖరి పై అనేక ప్రశ్నలు లేవనెత్తిన డాక్టర్ శ్రీకాంత్ గౌడ్, కవిత తండ్రికి రాసిన లేఖ లీక్ అవ్వడానికి ముందూ తరువాతా పార్టీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. వి. ప్రకాశ్‌తో కల్పిత సంఘటనల పేరుతో కవిత వ్యక్తిగత జీవితంపై దాడి జరగడం, తీన్మార్ మల్లన్న చేసిన ఆక్షేపణీయ వ్యాఖ్యలపై ఇప్పటి వరకూ చర్యలు తీసుకోకపోవడం, పనిచేసే అధ్యక్షుడు కేటీఆర్ – సీనియర్ నేత హరీష్ రావు వంటి నాయకులు మౌనం పాటించడం ప్రజల్లో అనుమానాలు మరింత పెంచుతోందని అన్నారు. అమెరికాలో ఉన్న సమయంలో కూడా చట్టపరమైన ప్రక్రియలు పాటించకుండా టిబిజికేఎస్ గౌరవ అధ్యక్షురాలి పదవి తొలగించడం పార్టీ అంతర్గత వ్యవహారం ఎలా నడుస్తుందో వెల్లడిస్తున్నదని వ్యాఖ్యానించారు. కవిత పార్టీ కోసం చేసిన త్యాగాలు మరువలేనివని, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కేంద్రం చేసిన రాజకీయ దాడిలో అన్యాయంగా జైలు అనుభవించాల్సి వచ్చినప్పటికీ నాయకత్వం ఆమె కోసం గళం ఎత్తలేదని ఆయన పేర్కొన్నారు. “త్యాగం కవితది, భోగం ఇంకొందరికి – ఇదే బిఆర్ఎస్‌లోని రాజకీయ వాస్తవం” అని ఆయన విమర్శించారు. ఎన్నో అవరోధాలు ఎదురైనా కవిత ప్రజల్లోకి వెళ్లి నిరుద్యోగులు, మహిళలు, రైతులు, విద్యార్థుల సమస్యలను స్వయంగా వింటూ వారి గొంతుకగా మారుతున్నారని గౌడ్ అన్నారు. మహిళా సమాజానికి సావిత్రిబాయి పూలేలా విద్యా స్ఫూర్తి, నిర్భయలా ఆత్మగౌరవం ఇచ్చే నాయకత్వం ఆమెదేనని ప్రశంసించారు. స్త్రీ అబల కాదని, ఆది శక్తి అనే భావనను రాజకీయంగా నిలబెట్టగల సామర్థ్యం కవితలో ఉందని ప్రజలు గుర్తించడం ప్రారంభించారని సూచించారు. బిఆర్ఎస్‌లో జరిగిన కుట్రలు మహిళల స్థానం ఎంత దిగజారిందో స్పష్టం చేస్తున్నప్పటికీ, ఆ రాజకీయ దద్దరిల్లే వాతావరణంలో కూడా తెలంగాణ భవిష్యత్తును నిర్మించే శక్తి కవితగారిదేనని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.



# గ్రామ ఎన్నికల్లో డిజిటల్ ప్రభంజనం






**పల్లెల్లో సోషల్ మీడియా ప్రచార హెూరాహెూరీ**
**అభ్యర్థుల కొత్త వ్యూహంమొబైల్‌లోనే మేనిఫెస్టోలు**

**హైద్రాబాద్, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైపోగా, ఈసారి ప్రచారంలో డిజిటల్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. గెలుపు లక్ష్యంగా అభ్యర్థులు వినూత్న మార్గాలను అనుసరిస్తూ, సోషల్ మీడియాను ప్రధాన ఆయుధంగా మార్చుకున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు గ్రామ ఎన్నికల ప్రచారానికి కేంద్రబిందువులుగా మారాయి. నామినేషన్లకు ముందే చాలా చోట్ల అభ్యర్థుల మద్దతుదారులు ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్ పేజీలు ఏర్పాటు చేశారు. గ్రామస్థుల మొబైల్ నంబర్లతో జాబితాలు సృష్టించి, రోజువారీ ప్రచార సమాచారం ఈ గ్రూపుల ద్వారానే చేరుతోంది. అభ్యర్థులు తాము చేయబోయే అభివృద్ధి పనులు, గ్రామ ప్రణాళికలు, సమస్యల పరిష్కార మార్గాలు వంటి అంశాలను మినీ డిజిటల్ మేనిఫెస్టోలు, షార్ట్ వీడియోలు, క్రియేటివ్ పోస్టర్ల రూపంలో ప్రజలకు అందిస్తున్నారు. ఒక్క క్లిక్‌తో గ్రామ ప్రజలకు చేరేలా ఈ డిజిటల్ ప్రచారం విస్తృతంగా వైరల్ అవుతోంది.

డిజిటల్ వాలంటీర్లను నియమించుకుని, యువతను ప్రచారంలో భాగస్వాములను చేస్తూ అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రత్యేక వ్యూహాలు అమలు చేస్తున్నారు. పాత పద్ధతిలో జరిగే పెద్ద సభల కంటే మొబైల్ ఫోన్లలో కనిపించే సందేశాలు, వీడియోలు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి అని గ్రామస్థులు చెబుతున్నారు. ఈసారి పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగం విస్తృతంగా పెరిగిన దృష్ట్యా, గ్రామీణ రాజకీయాల్లో డిజిటల్ ప్రచార యుగానికి నాంది పలికినట్టే కనిపిస్తోంది.

**కోసమేరుపు....**

సర్పంచ్ ఎన్నికల్లో నిలబడే పోటీదారులు సోషల్ మీడియాను డిజిటల్ మీడియాను వ్యక్తిగత ఫేసుబుక్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్ లను ఉపయోగించుకుంటూ ఆయా గ్రామల అభివృద్ధికోసం ఐదు సంవత్సరాలపాటు కొనసాగానున్న పదవులలో చేయబోయే అభివృద్ధిని మేనిఫెస్టోలా ద్వారా తెలియజేస్తూ ప్రజలను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. దానితో పాటు వంద రూపాయల బాండు పేపర్ల మీద వ్యక్తిగత పూచికత్తులు తయారుచేసి గ్రామ పెద్దల సమక్షంలో జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్ లలో అట్టి పూచికత్తులను సమర్పించి మానిఫెస్టోలో అమలుపర్చిన అంశాలను నెరవేర్చకపోతే గ్రామ ప్రజల పిర్యాదుల మేరకు చట్ట పరమైన చర్యలకు అర్హులమని వాంగ్మూలాలను సమర్పించిన అభ్యర్థులను మాత్రమే సర్పంచులుగా గెలిపించుకుంటే ఆయా గ్రామాలు అభివృద్ధిచేందుతాయాని ప్రకజాసంఘాలు గ్రామ పెద్దలకు, పోటీదారులకు, ఆయా గ్రామ ప్రజలకు, తెలుపుతున్నారు.

# పరామర్శకు వచ్చిన మంత్రికి నిలోఫర్ ఆస్పత్రిలో ఘోర పరాభవం

**హైద్రాబాద్, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

నగరంలోని నిలోఫర్ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం తీవ్ర ఉద్వేగభరిత వాతావరణం ఏర్పడింది. వీధికుక్కల దాడిలో గాయపడిన చిన్నారిని పరామర్శించేందుకు ఆసుపత్రికి వచ్చిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆవేదనతో నిలదీయడంతో ఒక దశలో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. పరామర్శకంటే ఆసుపత్రి పరిస్థితులు ఎంత దయనీయంగా ఉన్నాయో చూడాలని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకోవాలని ప్రజలు మంత్రిని సూటిగా ప్రశ్నించారు. మంత్రి వార్డులోకి అడుగుపెట్టిన వెంటనే, చిన్నారుల కుటుంబాలు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వరుసగా వివరించారు. వెంటిలేటర్లు అందుబాటులో లేక అత్యవసర చికిత్స కష్టసాధ్యమైందని, ఒకే బెడ్‌పై ముగ్గురు–నలుగురు పిల్లలను పడుకోబెట్టే స్థితి ఏర్పడిందని, మందులు–టెస్టులు ప్రైవేట్‌లో చేయించుకోవాల్సిన పరిస్థితి నిలిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, గంటల తరబడి చికిత్స ఆలస్యమవుతుందని, చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు మంత్రిముందే వేదన చెబుతుండడంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉత్కంఠభరితమైంది. “ఇలా పరామర్శకు రావడం వల్ల ప్రయోజనం ఏమిటి సార్? ఆసుపత్రిని ఒకసారి పూర్తిగా తిరిగి చూడండి”, “చిన్నపిల్లల ప్రాణాలు దెబ్బతింటున్నాయి.. ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?”, “ఫోటోలు తీయడానికి కాదు.. సమస్యలు పరిష్కరించడానికి రండి” అంటూ పలువురు సహాయకులు ఘాటుగా ప్రశ్నించారు. ప్రజల ఆగ్రహ ధాటికి మంత్రి కొద్దిసేపు మౌనంగా నిలబడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పరిస్థితి కాస్త ఉద్విగ్నంగా మారడంతో, మంత్రి వెంట ఉన్న అధికారులు, సిబ్బంది మధ్యవర్తిత్వం చేసి ప్రజలను శాంతపరిచారు. చిన్నారుల చికిత్సకు రాష్ట్రంలో ప్రముఖ కేంద్రంగా ఉన్న నిలోఫర్ ఆసుపత్రిలో మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఈ ఘటన మరోసారి బయటపడింది. తగిన వైద్య సదుపాయాలు అందక, పలువురు తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న నిర్లక్ష్యాన్ని, చిన్నారుల పట్ల చూపుతున్న అలక్ష్యాన్ని బహిర్గతం చేసిన ఈ సంఘటనపై ప్రజలు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు.



# కాకతీయ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**హన్మకొండ, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని డిసెంబర్ 6వ తేదీ ఉదయం 10.30 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయంలో నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ %ాజ/ూ% సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు వెల్లడించారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియం పక్కన ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించే కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం హాజరవుతారని తెలిపారు. బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అందరూ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ జయంతి యొక్క స్ఫూర్తిని స్మరించుకోవాలని డాక్టర్ ఎ. రాజు కోరారు.

# అమెరికాలో అగ్నిప్రమాదం

**ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి**

**హైదరాబాద్,డిసెంబర్5(జై భీమ్ న్యూస్):**

అమెరికాలోని బర్మింగ్‌హామ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అపార్ట్‌మెంట్ కంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. బర్మింగ్‌హామ్ లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో పదిమంది తెలుగు విద్యార్థులు నివసిస్తున్నట్లు సమాచారం. హఠాత్తుగా చెలరేగిన మంటలతో ఉక్కిరిబిక్కిరైనా విద్యార్థులు.. అపార్ట్‌మెంట్‌లో ఫైర్ ప్రారంభమైన కాసేపటిలోనే ఘాటైన పొగ వెలువడడంతో విద్యార్థులు శ్వాస తీసుకోలేక భయంతో కేకలు వేశారు. ప్రాణ భయంతో వణికిపోయారు. పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.లోపల చిక్కుకుపోయిన 13 మంది విద్యార్థులను అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొని వచ్చారు. ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాద్ చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో ఉడుముల సహజ రెడ్డి, కూకట్ పల్లికి చెందిన మరొక విద్యార్థి ఉన్నట్లు సమాచారం. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# సోమాజిగూడ రెస్టారెంట్‌లో స్వల్ప అగ్నిప్రమాదం

**హైదరాబాద్,డిసెంబర్5(జై భీమ్ న్యూస్) :**

సోమాజిగూడ లోని శ్రీకన్య కంఫర్ట్ రెస్టారెంట్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రెస్టారెంట్ కిచెన్ నుండి దట్టంగా పొగలు వెలువడ్డాయి. బిల్డింగ్ అయిదవ అంతస్తులో రెస్టారెంట్ ఉంది. భవనం నాలుగో అంతస్తులో ఉఖి జ్యూవెలర్స్ ఉంది. అయిదవ అంతస్తులో ఉన్న రెస్టారెంట్ నుండి పొగలు వెలువడ్డాయి. దీంతో అంతా భయాందోళనకు గురయ్యారు. ఉద్యోగులు, ఇతర పనులకు వెళ్లిన వారు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో అగ్నిప్రమాదం ఆందోళన కలిగించింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి ÷ర్, డిజార్డర్ సిబ్బంది చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి భవనం లోపల ఉన్న వారిని బయటికి తరలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఐనవోలు మండలంలో బిఆర్ఎస్-బీజేపీ ఖాళీ

**కాంగ్రెస్‌లోకి భారీగా నాయకుల ప్రవాహం**
**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్. నాగరాజు చేతుల మీదుగా 50 మందికి పైగా చేరిక**



**హన్మకొండ, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మండలంలో బిఆర్ఎస్, బీజేపీ పార్టీల బలం క్రమంగా తగ్గుతూ, కాంగ్రెస్ వైపు చేరికలు భారీగా పెరుగుతున్నాయి. ఉడుతగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీజేపీ నాయకులు జన్నపురెడ్డి దేవిక-నరోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డీ, రాజిరెడ్డి తో పాటు 50 మందికి పైగా కార్యకర్తలు నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే. ఆర్. నాగరాజు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నాగరాజు వారికి కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. తరువాత పార్టీలో చేరిన నాయకులు ఎమ్మెల్యే నాగరాజును శాలువా కప్పి పూలమొక్క అందజేసి సత్కరించారు.

**“స్థానిక ఎన్నికల్లో పాత-కొత్త అనే తేడా లేకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి” ఎమ్మెల్యే నాగరాజు పిలుపు..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత-కొత్త అనే విభేదాలు పక్కనపెట్టి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామాభివృద్ధికి బలమైన నాయకత్వం కీలకమని, కాంగ్రెస్ పాలనలో సంక్షేమం-అభివృద్ధి రెండూ సమర్థవంతంగా అమలవుతున్నాయని వివరించారు. గ్రామ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, జిల్లా జేబిఎం ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్, మండల నాయకులు రాకేష్ రెడ్డి, మార్నేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు బరిగెల ఆరోగ్యం, వెంకటయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు రాము, అలాగే కుమార్, లక్ష్మయ్య, కిరణ్, సంపత్ తదితర మండల-గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్

**హైదరాబాద్, చండూరు, (జై భీమ్ న్యూస్)**



ఓ రైతు నుండి లంచం తీసుకుంటుండగా చండూరు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రంగేహస్తం పట్టుకున్నారు. గట్టుపల్ మండలం తెరట్పల్లి గ్రామానికి చెందిన ఒక వివాదాస్పద అక్రమ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా బాధితులు కోరగా, ఆ వివరాలు ఇవ్వడానికి చంద్రశేఖర్ సుమారు రూ.20,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో అధికారులు గురువారం రాత్రి హైదరాబాద్ బాలాపూర్‌లోని చంద్రశేఖర్ నివాసంపై దాడి చేసి, లంచం తీసుకుంటున్న సమయంలోనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఏసీబీ అధికారులు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# సరైన సమయంలో సరైన వైద్యుడిని సంప్రదించడం వల్ల అనవసర పరీక్షల నుండి మిమ్మల్ని రక్షించవచ్చు

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు నగరంలోనీ వైట్‌ఫీల్డ్ ప్రాంతానికి చెందిన ఒక రోగి దగ్గు, శ్వాస ఆడకపోవడం మరియు అతని కుడి ఊపిరితిత్తులలో సమస్యలతో బాధపడుతున్నాడు. ప్రారంభ ఎక్స్-రే మరియు సిటి స్కాన్ అతనికి ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉందని సూచించాయి. అతని వార్షిక ఆరోగ్య తనిఖీ సమయంలో, అక్కడి వైద్యులు అతనికి ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉందని చెప్పారు. అయితే, అతను బెంగళూరు నగరంలోని మహాదేవపురం నియోజకవర్గం లోని వైట్ ఫీల్డ్ మెడికవర్ హాస్పిటల్‌లోని పల్మోనాలజిస్ట్ డాక్టర్ మంజునాథ్ బి.జి.ని సంప్రదించినప్పుడు, వైద్యుడు అన్ని నివేదికలను తనిఖీ చేసి, అతనికి ఊపిరితిత్తుల క్యాన్సర్ లేదని నిర్ధారించాడు. తదుపరి పరీక్షల్లో, రోగికి అలెర్జీ బ్రోంకోపల్మోనరీ ఆస్పెర్‌గిలోసిస్ ( ఎబిపిఎ) అనే పరిస్థితి ఉన్నట్లు నిర్ధారణ అయింది. డాక్టర్ మంజునాథ్ తగిన మందుల ఫలితంగా, రోగి యొక్క ఎక్స్-రే నివేదిక కేవలం రెండు వారాల్లో పూర్తిగా సాధారణీకరించబడింది మరియు అతను పూర్తిగా కోలుకున్నాడు. దీని గురించి మాట్లాడుతూ, డాక్టర్ మంజునాథ్ బి.జి. ఇలా అన్నారు: "సరైన సమయంలో సరైన వైద్యుడి నుండి చికిత్స పొందినంత వరకు అనవసరమైన పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదు." అని తెలిపారు.



## మామునూరు కేవీకేలో ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం






**వరంగల్, మామునూరు, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) మామునూరులో శాస్త్రీయ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేట్ డీన్ డా. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన అతిథులుగా కేవీకే ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డా. బిందు మాధురి పాల్గొని మాట్లాడుతూ రైతుల కోసం కేవీకే నిర్వహిస్తున్న శిక్షణలు, సాంకేతిక సూచనలు, నేల పరీక్ష ప్రయోగశాల సేవలను వివరించారు. పంటల ఎంపికలో నేల స్వభావాన్ని అర్థం చేసుకుని శాస్త్రీయ విధానాల్లో సాగు చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అసోసియేట్ డీన్ డా. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ రైతు ఆదాయ పెరుగుదలకు కీలకమని పేర్కొన్నారు. పంటల మార్పిడి, సేంద్రియ పదార్థాల వినియోగం, నేల ఆరోగ్య కార్డుల ప్రాముఖ్యతపై రైతులను అవగాహన కల్పించారు. సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సిహెచ్. సౌమ్య పచ్చిరొట్టె పంటలు, పప్పుధాన్యాల సాగు, సేంద్రియ పదార్థాల వినియోగం ద్వారా నేల భౌతిక లక్షణాలను మెరుగుపర్చుకోవచ్చని వివరించారు. సస్యరక్షణ విభాగ శాస్త్రవేత్త డా. రాజు పశువుల ఎరువు, సేంద్రియ ఎరువులు, ట్రైకోడెర్మా వీరిడే వాడకం, వాటి ప్రయోజనాలపై రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ కెమికల్స్, ఫర్టిలైజర్స్ సంస్థ రీజినల్ మేనేజర్ పురుషోత్తం, సీనియర్ ఆఫీసర్ అభిజిత్, కేవీకే శాస్త్రవేత్తలు డా. సాయికిరణ్, డా. గణేష్, యంగ్ ప్రొఫెషనల్ హర్ష రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## దేవన్నపేటలో గీతా కార్మికుడి ఆత్మహత్య-రోడ్డు పక్కనే మృతదేహం

**హసన్ పర్తి, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

దేవన్నపేట గ్రామంలో ఆర్థిక కష్టాలు యువకుడి ప్రాణాలు తీసిన ఘటన శుక్రవారం ఉదయం బయటపడింది. గ్రామానికి చెందిన జనగాని నాగరాజు (35) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబాన్ని పోషించేందుకు కల్లు గీతా పనులు, కౌలు వ్యవసాయం చేస్తూ వచ్చిన నాగరాజు ఇటీవల ఆదాయం తగ్గడంతో చిట్టీల అప్పులు భరించలేక తీవ్ర ఒత్తిడికి గురైనట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అప్పుల బారిన పడి మానసికంగా కుంగిపోయిన అతను తరచూ బాధపడే వాడని భార్య తెలిపింది. సుమారు 20 రోజులుగా అయ్యప్ప మాల ధరించి, ఓఆర్ఆర్ శివారులోని గుడిసెలో ఉంటూ వచ్చిన నాగరాజు, శుక్రవారం ఉదయం 09:30 గంటలకు ఇంటికి వచ్చి తిరిగి పనికి వెళ్లాడు. అయితే ఉదయం 11:40 గంటల సమయంలో గ్రామస్థుడు మహేందర్, నాగరాజు పురుగుల మందు తాగేశాడు అని కుటుంబానికి తెలిపాడు. వెంటనే భార్య, కుమారుడు వెతికే క్రమంలో దేవన్నపేట %-% ఓఆర్ఆర్ రోడ్డుపై దేవేందర్ ప్లాట్ దగ్గర నాగరాజు మృతదేహం కనిపించింది. ముక్కు, నోటి నుంచి నురగలు రావడంతో విషపదార్థం సేవించి మృతి చెందినట్లు గుర్తించారు. ఎవరిపైనా అనుమానం లేదు. అప్పుల ఒత్తిడే కారణం అని బాధితుడి భార్య లాహణ్యలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి దర్యాప్తు ప్రారంభించారు.

## ఎల్కతుర్తి జిపిఓల సంఘం నూతన అధ్యక్షులుగా శిఖ శంకర్ ఎంపిక



**ఎల్కతుర్తి, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న గ్రామ పరిపాలన అధికారుల సంఘం ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక ఫలితాలను ప్రకటించగా, శిఖ శంకర్ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి ములుగు సాంబరాజు ఎంపిక కాగా, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ కృష్ణ బాధ్యతలు చేపట్టనున్నారు. సహాయ కార్యదర్శిగా పెసరు శ్రీనివాస్, కోశాధికారిగా తిక్క సందీప్, ప్రచార కార్యదర్శిగా ఎన్. కవితారాణి ఎన్నికయ్యారు. అలాగే సంఘ సభ్యులుగా మర్రి వరలక్ష్మి, ప్రతిమ, సురేష్ ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు అనంతరం స్థానిక తహసీల్దార్ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అధికారులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, గ్రామ పరిపాలన అధికారుల సంక్షేమం, సేవా ప్రమాణాల మెరుగుదల కోసం నూతన కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.

## కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలిగా ఆచార్య జి. శమితా నియామకం



**హన్మకొండ, 5 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య జి. శమితాను పాఠ్య ప్రణాళిక కమిటీ అధ్యక్షురాలిగా రెండేళ్ల కాలానికి నియమిస్తూ విశ్వవిద్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆమోదంతో, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఈ మేరకు అధికారిక ఆదేశాలను విడుదల చేశారు. డిసెంబర్ 5వ తేదీన ఆచార్య శమిత, ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. విభాగ అభివృద్ధి, పాఠ్య ప్రణాళిక సవరణ, నాణ్యమైన విద్యా ప్రమాణాల కోసం ఆమె చేపట్టనున్న చర్యలకు విశ్వవిద్యాలయ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య శమితాను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ



**హన్మకొండ, 5 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జనవరి 8%-%9 తేదీల్లో జరగనున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన గోడపత్రికను కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి. రాధిక రాణి, కాలేజీ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ %డ% సదస్సు కన్వీనర్ డాక్టర్ బి. యుగంధర్, కామర్స్ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సారంగపాణి, డాక్టర్ జి. రాజు, డాక్టర్ పి. రాజి రెడ్డి, జంతుశాస్త్ర విభాగ అసోసియేట్ డాక్టర్ జే. లకన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. విభాగం నిర్వహిస్తున్న ఈ జాతీయ సదస్సు ద్వారా లైబ్రరీ శాస్త్రం, సమాచార శాస్త్ర రంగాల్లో తాజా పరిశోధనలు, అభివృద్ధులు, శిక్షణా అవకాశాలు ప్రతిపాదిత విధానాలపై చర్చించనున్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గురించి ఇంటింటి ప్రచారం

**బీదర్ (కర్ణాటక) జిల్లా జై భీమ్ న్యూస్ :**



తేదీ 6 డిసెంబర్ 2025 సాయంత్రం 4 గంటలకు డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ బీదర్‌లో బుద్ధ సామాజిక, విద్యా మరియు సాంస్కృతిక ట్రస్ట్ బీదర్ 6-12-2025 నుండి 14 ఏప్రిల్ 2025 వరకు "ఇంటింట అంబేద్కర్ ప్రచారం" 2025-26ను ప్రారంభించనున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం రోజు సాయంత్రం ఈ ప్రచారం ప్రతీకాత్మకంగా ప్రారంభించబడుతుంది. పూజ్యులైన భంతే వరజ్యోతి ఇంటింటికీ అంబేద్కర్ అభియనం అమలు కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కాశీనాథ్ చెల్వా ఈ ప్రచారానికి అధ్యక్షత వహిస్తారు. ప్రచార అమలు కమిటీలోని అన్ని నాయకులు అతిథులుగా పాల్గొంటారని, ఎందుకంటే బుద్ధ బసవ అంబేద్కర్ అనుచరులు, బౌద్ధ భక్తులు, కార్యకర్తలు, రచయితలు, ఆలోచనాపరులు, సైద్ధాంతిక నాయకులు, మహిళలు, యువత మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బుద్ధ లైట్ ట్రస్ట్ అధ్యక్షుడు మరియు ప్రచార కన్వీనర్ మహేష్ గోర్నాల్కర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## కేయూ పరీక్షల నియంత్రణాధికారిగా ఆచార్య రాజేందర్ కట్లకు మరో సంవత్సరం పదవీ కొనసాగింపు



**హన్మకొండ, 5 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారిగా వ్యవహరిస్తున్న ఆచార్య రాజేందర్ కట్ల పదవిని మరో ఒక సంవత్సరం పాటు కొనసాగిస్తూ విశ్వవిద్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆమోదంతో, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను విడుదల చేశారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న ప్రకారం, ఆచార్య రాజేందర్ కట్ల ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలను మరొక సంవత్సరం చేపట్టనున్నారు. విశ్వవిద్యాలయంలో పరీక్షల నిర్వహణ, విద్యా పరిపాలనలో ఆయన సేవలు గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వవిద్యాలయ వర్గాలు తెలియజేశాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలోని బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య రాజేందర్ కట్లకు అభినందనలు తెలియజేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, సమర్థతకు ఆయన చేసిన కృషిని వారు ప్రశంసించారు.

# ఆదివాసులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ పిడిఎస్యు నిరసన

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**హన్మకొండ, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**




ఛత్తీస్‌గఢ్ అస్‌దేవ్ అటవీప్రాంతాల్లో బొగ్గు తవ్వకాల విస్తరణకు వ్యతిరేకంగా శాంతియుతంగా ర్యాలీ చేసిన ఆదివాసులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్‌ను హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం హనుమకొండ అశోక్ జంక్షన్‌లో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. ఈ నిరసనలో పాల్గొన్న నిఖిల్, వెంకట్, అజయ్, ఈశ్వర్, ప్రణయ్, పవన్, రవితేజలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆదివాసులపై లాఠీచార్జ్ జరపడం దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. ఆదివాసుల హక్కులను రక్షించాల్సిన బీజేపీ ప్రభుత్వం షెడ్యూల్%-%5, షెడ్యూల్%-%6, 1/70, పెసా చట్టాలను అమలు చేయకుండా తుంగలో తొక్కుతూ అడవులు, ఖనిజ సంపదను అంబానీ, అదానీ, టాటా, వేదాంత, జిందాల్ వంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని విమర్శించారు. ఆదివాసుల జీవనాధారం అయిన అటవీ సంపద నాశనం అవుతుండటమే కాక పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందని, దేశ సంపద కొద్ది కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసి హననానికి పాల్పడుతోంది అని ఆరోపించిన పిడిఎస్యు నేతలు ఛత్తీస్‌గఢ్ అస్‌దేవ్ అటవీప్రాంతాల్లో జరుగుతున్న బొగ్గు తవ్వకాలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

# "నాలో నేను చూసిన సమాజం" భారతీయ విలువల క్షీణతపై యువకుడి కవాతు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

"స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం" అనే రాజ్యాంగం ప్రతిపాదించిన విలువలు నేటి భారతీయ సమాజంలో ఎంతవరకు నిలుస్తున్నాయన్న దాని పై ఆత్మపరిశీలన చేస్తూ కొమురం భీమ్ ఆసిఫాబాద్‌కు చెందిన ఒంఢ్రు రవీందర్ "నాలో నేను చూసిన సమాజం" పేరుతో ప్రజల్లో విస్తృత చర్చనీయాంశమవుతున్న వ్యాఖ్యానాన్ని చేశారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పిస్తామని చేసిన ప్రతిజ్ఞ, నేటి పరిస్థితుల్లో శూన్యమవుతున్నట్లు కనిపిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం శతాబ్దాలుగా అనేక మతాలు, కులాలు, సంస్కృతులు కలసి జీవించిన మహత్తర నేల అని, ప్రపంచానికి మానవత్వం, సహనం, ఆతిథ్యం, సాంస్కృతిక వైవిధ్యాలను పరిచయం చేసిన నేల ఇదే అని రవీందర్ గుర్తుచేశారు. ఆర్యభట, బుద్ధుడు, వివేకానందుడు, గాంధీ, అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులను ఇచ్చిన దేశంలో నేడు మతం పేరుతో, కులం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే సంస్థలు పుట్టుకొస్తుండటం ఆందోళనకరమని ఆయన అన్నారు. స్త్రీల భద్రత, గౌరవం, హక్కుల విషయంలోనూ దేశం ఇంకా వెనక్కి వెళ్లిపోతుండటం బాధాకరమని రవీందర్ పేర్కొన్నారు. పురుషాధిక్యత ముసుగులో స్త్రీని కుటుంబానికి పరిమితం చేస్తూ, ఆమెపై లైంగిక, భావోద్వేగ, ఆర్థిక హింసలు పెరుగుతున్నాయని ఆయన ఆత్మపరిశీలన చేశారు. సాంకేతికంగా ముందుకు సాగుతున్నా మానవ విలువలు వెనక్కి వెళ్లిపోవడం సమాజానికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. కులాంతర వివాహాలపై అసహనం పెరిగి హత్యలకు కూడా దారి తీస్తున్న పరిణామాలు, చట్టాల దుర్వినియోగం, కుల%-%మత అహంకారాల పెరుగుదల ఎఅన్నీ ఇవన్నీ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని రవీందర్ ఖండించారు. స్వతంత్ర భారతం సమానత్వం వైపు నడవాల్సిన సమయంలో విభజన శక్తులు పుంజుకోవడం ప్రజాస్వామ్యానికి ముప్పని ఆయన అభిప్రాయపడ్డారు. దేశాన్ని రక్షించేది చట్టాలు మాత్రమే కాదని, ప్రజల మనస్తత్వం, మానవత్వం, పరస్పర గౌరవమే భారత రాజ్యాంగానికి నిజమైన రక్ష అని రవీందర్ పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు ఒక దీపంలా వెలిగితేనే దేశం ప్రకాశిస్తుంది. మనం సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవత్వం విలువలను అనుసరించినప్పుడు మాత్రమే నిజమైన గణతంత్రం నిలుస్తుంది అని ఆయన పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి శక్తివంతంగా నిలవాలంటే ప్రజలే మారాలి, మనస్సులు మారాలి, మనవాళ్లను మనుషులుగా చూడాలి అని రవీందర్ అభిప్రాయంతో తన ఆత్మపరిశీలన ముగించారు.



# యువతకు ఆదర్శం కేసీఆర్ స్వరాష్ట్ర పోరాటం

**ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు**

**హన్మకొండ, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత, స్వరాష్ట్ర సాధకుడు కేసీఆర్ తెలంగాణ ఉద్యమ చరిత్ర, త్యాగాలు, విద్యార్థుల పాత్రను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 11 రోజుల పాటు నిర్వహిస్తున్న దీక్షా దివస్ కార్యక్రమాల్లో భాగంగా, శుక్రవారం బాలసముద్రలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్వీ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న ఆయన, విద్యార్థులకు ఉద్యమ చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, నేటి తరానికి తెలంగాణ ప్రాంత చరిత్ర, వెనుకబాటు, 60 ఏండ్ల అణచివేత, కేసీఆర్ 14 ఏళ్ల స్వరాష్ట్ర పోరాటం, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి తప్పనిసరిగా వివరించాలి అన్నారు. కేసీఆర్ ఉద్యమ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని, ఆయన చేసిన 11రోజుల ఆమరణ నిరాహార దీక్షే తెలంగాణ సాధనకు నాందిగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ ఎవరో ఇచ్చింది కాదు... కేసీఆర్, తెలంగాణ సమాజం, సకల జనుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం. నాటి 'నీళ్లు%-%నిధులు%-%నియామకాలు' లక్ష్యాన్ని స్వరాష్ట్రంలో నెరవేర్చాం. మన నీళ్లు మనకు వచ్చాయి, మన నిధులు మనకే దక్కుతున్నాయి, మన పిల్లలకు నియామకాలు అందుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పోరాటం చిరస్మరణీయం. విద్యార్థులు, యువత ప్రాణత్యాగాలే నేటి స్వరాష్ట్రానికి పునాది. కేసీఆర్ ఉద్యమానికి విద్యార్థులు అండగా నిలిచారు అని అన్నారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కేసీఆర్ గారి పోరాటం, ఉద్యమ నేపథ్యం, రాష్ట్ర అభివృద్ధిని తెలియజేయడం అభినందనీయమని చెప్పారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ ప్రారంభించిన ఉద్యమ దీక్షను స్మరించుకుంటూ ప్రతి ఏడాది 11 రోజులపాటు దీక్షా దివస్ నిర్వహిస్తున్నామని వివరించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, "విశ్వవిద్యాలయాలు నాటి ఉద్యమానికి కేంద్రాలయ్యాయి. కేసీఆర్ పోరాటానికి విద్యార్థులు వెన్నుదన్నుగా నిలిచారు. నాటి పరిస్థితుల్లో విద్యార్థులు నిర్బంధాలు దాటి ఉద్యమాన్ని ముందుకు నడిపారు" అని అన్నారు. కేసీఆర్ ఉద్యమ చరిత్రను నేటి తరానికి తప్పనిసరిగా తెలియజేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ కత్తెరపెల్లి దామోదర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, జిల్లా కో%-%ఆర్డినేటర్ గంద్రకోట రాకేష్ యాదవ్, విద్యార్థి నాయకులు గొల్లపెల్లి వీరస్వామి, పస్తం అనిల్ కుమార్, కోరపెల్లి రాజేష్, రాసూరి రాజేష్, స్నేహిత్, భార్గవ్, పవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర అభ్యర్థిగా జింకల కృష్ణ ముదిరాజ్

**చౌటుప్పల్: జై భీమ్ న్యూస్**

చౌటుప్పల్ మండలం దండుమల్లాపురం గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా జింకల కృష్ణ ముదిరాజ్ నామినేషన్ వేశారు జింకల కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలందరినీ కోరారు.గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకున్నట్లయితే నేను కాని నా కుటుంబ సభ్యులకు కాని ఇప్పుడున్న ఆస్తులకు మించి అక్రమంగా ఎంత సంపాధించిన అటువంటి ఆస్తిని గ్రామ పంచాయతీ జాప్తు చేయవచ్చని గ్రామ ప్రజలకు పంచవచ్చని వంద రూపాయల ఒక బాండ్ వ్రాసి గ్రామ ప్రజలకు విన్నవించుకున్నారు.ఈ బాండ్ గ్రామ ప్రజల చేతుల్లో పెడుతున్నానని అన్నారు.పనులు చేయడానికి ప్రజల దగ్గర చేయి చాచనని అన్నారు.గ్రామ పంచాయతీ సొమ్మును అక్రమంగా ఖర్చు చేయనని అన్నారు.తప్పుడు లెక్కలు చూపించి అక్రమంగా సంపాదించనని అన్నారు గ్రామ సమగ్రాభివృద్ధికి గ్రామానికి సేవ కూడినై పని చేస్తాను కావున మీ అమూల్యమైన ఓటు ను నాకు వేసి గెలిపించాలని ప్రార్ధించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రతను విద్య గ్రామ అభివృద్ధి ఆరోగ్యం ప్రతి ఒక్కటి ప్రభుత్వ నుండి వచ్చే ఫాండ్ ను గ్రామ ప్రజల సమక్షంలో చర్చించి న్యాయ బద్ధముగా ఖర్చ్ చేస్తానని అన్నారు. స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జింకల కృష్ణ ముదిరాజ్ గ్రామ ప్రజలకు రాసిన బాండ్ గ్రామంలో చర్చకు దారి తీసింది ఇంతకుముందు ఎందరో పోటీ చేశారు కానీ గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ ప్రజలకు న్యాయబద్ధంగా ధర్మబద్ధంగా పాలన సాగిస్తానని ఎటువంటి అన్యాయానికి అక్రమాలకు చావులేకుండా పారదర్శకమైన పాలన అందిస్తారని బాండ్ వ్రాసీవ్వడం గ్రామ ప్రజల్లో విపరీతమైన చర్చ జరుగుతుందని తెలియజేశారు.నోటుకు ఓట్లను అమ్ముకోవద్దని ఎటువంటి వాటికి ఆశపడి పోవద్దని తెలిపారు.



# సికింద్రాబాద్‌లో భారీ హవాలా ర్యాకెట్ భగ్నం

**కారులో దాచిన రూ. 4 కోట్లు స్వాధీనం**





भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100
रु. 100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA BT 351123

Tran Id: 251204202504609400
Date: 04 DEC 2025, 08:27 PM
Purchased By:
JINKALA KRISHNA
S/o LATE JINKALA PANDARI
R/o YADADRI-BHUVANAGIRI DIST
For Whom
** SELF **

V. MOHAN BABU
LICENSED STAMP VENDOR
Lic. No. 15-14-005/2017
Ren.No. 15-14-045/2023
H No 9-70/1, Raghu Homes
Colony, Balapur, Saroornagar
Mandal, R. R. Dist, Ts.
Ph 9951078071

దండు మల్లాపురం గ్రామ ప్రజలకు
నా ఒప్పంద పత్రము

జింకల కృష్ణ ముదిరాజ్ తండ్రి : కీ॥శే॥ జె.పాండరి, అను నేను తెలియజేయునది ఏమనగా

గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా నన్ను ఎన్నుకుంటే, నేను కానీ, నా కుటుంబం కానీ ఇప్పుడు ఉన్న ఆస్తులకు మించి అక్రమంగా ఎంత సంపాదించినా, అలా పెరిగిన వాటిని గ్రామ పంచాయతీ జప్తుచేసి ప్రజలకు పంచవచ్చునని తెలియజేస్తూ, ఈ బాండ్ పేపర్ రాసి మీ అందరి చేతుల్లో పెడుతున్నాను.

1) గ్రామ అభివృద్ధి పనులు చేయడానికి ప్రజల దగ్గర చేయిచాచను.
2) గ్రామ పంచాయతీ సొమ్మును అక్రమంగా ఖర్చు చేయను.
3) గ్రామ పంచాయతీకి తప్పుడు లెక్కలు చూపించి వెనుకేసుకోను.
4) గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు సేవకుడినై పని చేస్తాను.

కావున మీ అమూల్యమైన ఓటు వేసి, నన్ను మన గ్రామ సర్పంచ్‌గా గెలిపించాల్సిందిగా ప్రార్థిస్తున్నాను.

5/12/2025
జింకల కృష్ణ ముదిరాజ్
తండ్రి : కీ॥శే॥జె.పాండరి
దండు మల్లాపురం
సెల్ నెం. 9618568331

**హైద్రాబాద్, 5 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

సికింద్రాబాద్ పరిధిలో భారీ హవాలా డబ్బు రవాణా జరుగుతుందన్న ఖచ్చితమైన సమాచారంతో బోయిన్‌పల్లి పోలీసులు నిర్వహించిన దాడిలో పెద్దఎత్తున హవాలా ర్యాకెట్ బయటపడింది. కారులో రహస్యంగా తరలిస్తున్న రూ. 4 కోట్ల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెక్‌పోస్ట్ వద్ద ఆపే ప్రయత్నంలో వేగంగా పారిపోయిన అనుమానాస్పద కారును పోలీసులు దాదాపు 15 కిలోమీటర్లు చేజ్ చేసి చివరకు పట్టుకున్నారు. అనంతరం వాహనాన్ని పూర్తిగా పరిశీలించిన పోలీసులు, డిక్కీ, స్పేర్ టైర్ లోపల, బానెట్, సీట్ల కింద ప్రత్యేకంగా తయారు చేసిన రహస్య కెవిటీలు, మార్చిన భాగాల్లో బాగా దాచిన నోట్ల కట్టలను కనుగొన్నారు. కారును మొత్తం ఓపెన్ చేయించగా, హవాలా నెట్‌వర్క్‌కు చెందిన ముఠా అత్యంత ప్రణాళికాబద్ధంగా నగదు రవాణా చేస్తున్నట్టు స్పష్టమైంది. ఘటనలో పాల్గొన్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, డబ్బు మూలం, గమ్యం, ఇందులో ఉన్న నెట్‌వర్క్ వివరాల కోసం తీవ్రంగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ పట్టివేతతో హైదరాబాద్%-%సికింద్రాబాద్ ప్రాంతంలో

# రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహసీల్దార్

**హైద్రాబాద్, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం తెరట్పల్లి గ్రామానికి సంబంధించిన ఒక అక్రమ రిజిస్ట్రేషన్ సమాచారాన్ని ఇవ్వడం కోసం రూ. 15 వేలు లంచం డిమాండ్ చేసిన డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుల నుండి లంచం తీసుకునేందుకు చంద్రశేఖర్ హైదరాబాద్ నగరంలోని బాలాపూర్‌లో ఉన్న తన నివాసానికి రావాలని చెప్పినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడు అందించిన ఫిర్యాదు మేరకు ఉచ్చుపన్నిన అధికారులు, డిప్యూటీ తహసీల్దార్ లంచం తీసుకుంటున్న సమయంలోనే దాడి చేసి పట్టుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో అక్రమ రిజిస్ట్రేషన్ సంబంధిత వివరాలు చెప్పడానికి, సంబంధిత పత్రాలు అందించడానికి లంచం కోరిన నిర్ధారణ జరిగినట్లు ఏసీబీ వర్గాలు పేర్కొన్నాయి. ఘటనపై మరింత విచారణ జరుగుతోంది. అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఈటెల వీరాభిమాని అమీర్ పాషా హఠాన్మరణం

**బిజీగిరి షరీఫ్ గ్రామంలో విషాదఛాయలు**
**గుండెపోటుతో 35ఏళ్ల యువకుడు మృతి**
**కుటుంబానికి ప్రభుత్వం, నాయకులు అండవలసిందిగా గ్రామస్థుల విజ్ఞప్తి**

**జమ్మికుంట, డిసెంబర్ 5 (జై భీమ్ న్యూస్)**



జమ్మికుంట మండలంలోని బిజీగిరి షరీఫ్ గ్రామానికి చెందిన ఈటెల రాజేందర్ వీరాభిమాని అమీర్ పాషా (35) గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో అకాల మరణం చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. దినసరి కూలీగా జీవనం సాగిస్తున్న అమీర్ పాషాకు భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు అమీర్ పాషా చిన్ననాటి నుంచే కట్టుబడి, ఆయన రాజకీయ ప్రయాణంలో నిరంతరం అండగా నిలిచాడు. హుజురాబాద్ ఉపఎన్నికల్లో రాత్రింబవళ్ళు తిరుగుతూ ఈటెల గెలుపు కోసం గడపగడపకు ప్రచారం చేయడమే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అభ్యర్థుల తరపున చురుకుగా పనిచేశాడు. గురువారం కూడా సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో బిజీగా గడిపిన ఆయన, అలసటతో ఇంటికి వచ్చి కొద్ది సేపటికే తీవ్ర గుండెపోటుతో కుప్పకూలి మృతిచెందాడు. ఈ ఘటన గ్రామంలో శోకసంద్రం ముంచెత్తింది. నిరుపేద కుటుంబానికి చెందిన అమీర్ పాషా ఉండటంతో, అతని భార్య%-%పిల్లలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిపోయారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కుటుంబానికి ప్రభుత్వం అత్యవసర సహాయం అందించాల్సిందిగా, స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి ఆర్థిక అండ అందించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామస్థుల మాటల్లో "పార్టీ కోసం, నాయకుడి కోసం తనని తాను మరచిపోయి పనిచేసిన యువకుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. చిన్నపిల్లలు అనాథలవ్వకుండా చూడాలి" అని కోరుతున్నారు.

# అదనపు కలెక్టర్ పై ఏసీబీ దాడిలో నిజమేంత?

**హన్మకొండ అదనపు కలెక్టర్ ని ప్రైవేట్ వ్యక్తులు పగబట్టి ఇరికించారా?.**
**హన్మకొండ అదనపు కలెక్టర్ పై నిర్వహించబడిన దాడి ప్రత్యక్షమైనదా.. పరోక్షమైనదా..**
**ఏసీబీ అధికారుల వివరణలో నిర్వహించిన దాడిలో ద భిన్నభిప్రాయసేకరణలు కనిపిస్తున్నాయి.**
**హన్మకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏసీబీ దాడులపై జై భీమ్ క్రైమ్ విభాగం స్పెషల్ ఫోకస్**




**హన్మకొండ, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడిపై పలువురు భిన్నభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. అదనపు కలెక్టర్ పేరు చెప్పి డబ్బుల వసూళ్లకు పాల్పడిన ఉద్యోగులు నేరుగా డబ్బులు తీకుంటుండగా, పట్టుబడినట్లుగా అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడికి సంబందించిన వీడియోను బహిరంగ పరుస్తున్నప్పటికిని అదనపు కలెక్టర్ నేరుగా డబ్బులు ఎక్కడ డిమాండ్ చేసినట్లుగాని, డబ్బులు తీకున్నట్లు గాని ఏసీబీ అధికారులు చూపిస్తున్న వీడియోలో ఎక్కడ కనిపించకపోవడంతో పిర్యాదు దారులు కావాలానే అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పేరును ప్రస్తావించినట్లుగా ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. దానితో పాటు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య దాడి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులతో బేరం కుదుర్చుకొమ్మని బాధితుడు ప్రస్థావించిన విషయాన్నీ మాత్రమే తెలియజేశారు తప్ప అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నేరుగా డబ్బులు తెమ్మన్నట్లుగాని, నేరుగా డబ్బులు తీకున్నట్లుగాని నివృత్తి పరిచే ఆధారాన్ని ఎక్కడ చూపించలేకపోయారు. దీన్నిబట్టి చూ చూస్తే ప్రైవేటు వ్యక్తులు కావాలనే ఏసీబీ దాడిలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని ఇరికించినట్లుగా పలువురు ఉద్యోగులు భావిస్తున్నారు. దానితో పాటు విధులు ముగించుకొని బయటకు వెళ్తున్న అదనపు కలెక్టర్ ను ఏసీబీ అధికారులు బలవంతంగా ఆరెస్టు చేసినట్లు కలెక్టరేట్ లో జోరుగా చర్చసాగుతుంది. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆరెస్టు పై సమగ్ర విచారణ జరిపించాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# గ్లోబల్ సమ్మిట్‌కు వస్తానన్న హామీ

**హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు ఆహ్వానించేందుకు స్వయంగా వెళ్లిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**తెలంగాణ అభివృద్ధి అద్భుతం: సుఖ్వీందర్ ప్రశంస**

**హైద్రాబాద్, 5 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2025'కు తాను తప్పకుండా హాజరవుతానని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు హామీ ఇచ్చారు. ఈమేరకు ఆయనతో శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శిమ్లాలో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎం సుఖ్వీందర్ కు ఆహ్వానం అందజేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఈనెల 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ వివరాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర భవిష్యత్ దిశపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, తెలంగాణ అభివృద్ధి అద్భుతం, దేశానికి ఆదర్శం అని ప్రశంసలు కురిపించారు. తెలంగాణ డెవలప్‌మెంట్ మోడల్ పట్ల ఆయన ప్రత్యేక ఆసక్తి చూపినట్లు తెలిసింది.

**ప్రతిష్టాత్మకంగా సమ్మిట్ ఏర్పాట్లు..**

ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడం, తెలంగాణ బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సమ్మిట్‌ను దావోస్ తరహాలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోని సుమారు 3,000 మంది ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్ దిగ్గజ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాయబారులు హాజరు కానున్నారు. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించారు.

**'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక పత్రం ఆవిష్కరణ**

ఈ సమ్మిట్‌లో రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశను ప్రతిబింబించే 'తెలంగాణ రైజింగ్%-%2047' దార్శనిక పత్రాన్ని అధికారికంగా ఆవిష్కరించనున్నారు. అదేవిధంగా క్రీడా నగర ప్రాజెక్టులు, సినీ స్టూడియోలు, పర్యాటక రంగం, టెక్నాలజీ, పరిశ్రమల విభాగాల్లో పలు పెట్టుబడి ఒప్పందాలు (ఎంఓయూస్) కుదిరే అవకాశం ఉంది. ఈ సదస్సు తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలకు కీలక వేదికగా మారనుందని అధికారులు భావిస్తున్నారు.



## సాయుధ దళాల పతాక దినోత్సవం-2025

**విరాళాల సేకరణ కార్యక్రమంలో ఉత్సాహం**



**హన్మకొండ, డిసెంబరు 5 (జై భీమ్ న్యూస్)**

సాయుధ దళాల పతాక దినోత్సవం–2025 సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్‌లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎస్. సత్యశ్రీ, కార్యాలయ సిబ్బంది, ఎన్సీసీ కేడెట్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్సీసీ కేడెట్లను ఉద్దేశించి మాట్లాడిన కలెక్టర్ స్నేహ శబరీష్, "దేశ రక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టే సైనికుల కుటుంబాల సహాయానికి ఈసారి మరింతగా విరాళాలు సేకరించాలి. శత్రు దేశాల నుండి మన దేశాన్ని కాపాడుతున్న సైనికులకు ఇచ్చే విరాళం ఎంతైనా తక్కువే" అని పేర్కొన్నారు. తర్వాత ఎన్సీసీ కేడెట్లు ఐదు జట్లుగా విభజించి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, వ్యాపార సంస్థల్లో, దుకాణాల్లో, ప్రయాణికుల మధ్య విస్తృతంగా పతాక స్టిక్కర్లను అతికిస్తూ విరాళాలు సేకరించారు. ప్రజలు ఉత్సాహంగా స్పందించడంతో సేకరణకు మంచి ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎస్. సత్యశ్రీ, కార్యాలయ ఉద్యోగులు, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## "తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్‌కు రండి"

**జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ఆహ్వానించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**న్యూ ఢిల్లీ, 5 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ప్రత్యేకంగా ఆహ్వానించారు. శుక్రవారం న్యూఢిల్లీలోని జమ్మూ కశ్మీర్ హౌస్‌లో జరిగిన ఈ భేటీలో, సమ్మిట్ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను మంత్రి స్వయంగా సీఎం ఒమర్ అబ్దుల్లాకు అందజేశారు. ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన వివరాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో ముందుకు సాగుతున్నదని, దీనికి అనుగుణంగా అన్ని రంగాలకు భవిష్యత్తు వృద్ధి లక్ష్యాలను ప్రతిబింబించేలా "తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్" సిద్ధం చేసినట్లు తెలిపారు. నీతి ఆయోగ్ సూచనలతో పాటు వివిధ రంగాల నిపుణుల మేథోమథనంతో ఈ డాక్యుమెంట్ రూపొందించబడినట్లు మంత్రి వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లోనే ఈ కీలక విజన్ పత్రాన్ని ఆవిష్కరించనున్నామని చెప్పారు.

## ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సభ

**కమిటీ అధ్యక్షుడు పాక రమేష్ యాదవ్ పిలుపు**

**ఎల్కతుర్తి, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహాపరినిర్వాణ దినాన్ని ఎల్కతుర్తి మండలంలో నేడు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉదయం 10 గంటలకు వర్ధంతి సభ జరగనుందని బహుజన మహనీయుల ఉత్సవ మరియు వర్ధంతి కమిటీ ప్రకటించింది. కమిటీ అధ్యక్షుడు పాక రమేష్ యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దేశంలోని ప్రతి సామాజిక వర్గం కోసం చేసిన సేవలు యుగయుగాల పాటు నిలిచే మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాలకు హక్కులు, న్యాయం, సమానత్వం సాధించడానికి ఆయన చేసిన పోరాటం సమాజానికి శాశ్వత ప్రేరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, అంబేద్కర్ సంఘ నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాక, గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులుగా నిలబడిన వారు కూడా కార్యక్రమంలో పాల్గొని మహనీయునికి నివాళి అర్పించాలని రమేష్ యాదవ్ కోరారు. వర్ధంతి సభ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో జరిగి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపింది.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**వరంగల్, 5 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని జిల్లా వేర్‌హౌస్ గోదాముల్లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల (ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శుక్రవారం తనిఖీ చేశారు. ఆమెతో పాటు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు మరియు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఈ తనిఖీలో పాల్గొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ సాధారణ తనిఖీలలో భాగంగా, స్ట్రాంగ్‌రూమ్‌లలో భద్రపరిచిన ఈవీఎంలను కలెక్టర్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. గోదాంల భద్రతా వ్యవస్థ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, స్ట్రాంగ్ రూమ్ రికార్డులు, ప్రవేశ–నిష్క్రమణ రిజిస్ట్రర్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈవీఎంల సంరక్షణ, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. అధికారులు అవసరమైన వివరాలను కలెక్టర్‌కు నివేదించారు. తనిఖీలో ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఎన్నికల పర్యవేక్షకులు జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాస్, శ్యామ్ సుందర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా రంగనాథ్.. చెరువుల కబ్జాలపై పోరాటం నుంచి అవినీతి అధికారుల వరకు 'భయం'గా మారిన పేరు

**హైద్రాబాద్, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



రాష్ట్రవ్యాప్తంగా చెరువుల కబ్జాలు, ప్రభుత్వ భూముల అక్రమ వినియోగం, ఎఫ్‌టీఎల్ పరిమితుల ఉల్లంఘనలపై నిరంతరంగా పోరాడుతూ వచ్చిన హైడ్రా రంగనాథ్ ఇప్పుడు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొన్ని అధికారులకు కూడా గణనీయమైన సవాలుగా నిలుస్తున్నారని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. చెరువుల రక్షణ ఉద్యమంలో ప్రముఖంగా నిలిచిన ఆయన, ఇటీవల అక్రమాలపై సేకరించిన ఆధారాలను ఏసీబీకి అందజేస్తూ అవినీతిని వెలికి తీయడంలో కీలకపాత్ర పోషిస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలో ఇటీవల రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో ఉన్న ఒక ఉన్నతాధికారిపై ఏసీబీ సోదాలు నిర్వహించింది. అధికారిక వర్గాల ప్రకారం, ఆయన జీవనశైలి, ఆస్తుల విలువ, బినామీ పెట్టుబడులపై విచారణ కొనసాగుతోంది. ఈ ఆరోపణలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని అందించినవారిలో రంగనాథ్ కూడా ఉన్నారని తెలుస్తోంది. అదే సమయంలో, కూకట్‌పల్లి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాల అనుమతులకు సంబంధించి రికార్డుల తారుమారుపై కూడా రంగనాథ్ చేసిన ఫిర్యాదులు ఏసీబీ దర్యాప్తుకు దారితీశాయి. చెరువు రక్షణ ప్రాంతంలో అనుమతుల మంజూరులో అవకతవకలు జరిగాయని ఆయన అందజేసిన వివరాల ఆధారంగా ఏసీబీ చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని పలు చెరువులు కబ్జాకు గురైన సందర్భాల్లో కూడా ఇదే విధంగా రంగనాథ్ వ్యవహరిస్తున్నారని సమాచారం. అక్రమ నిర్మాణాలకు సహకరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల జాబితాను సేకరించడంతో పాటు, వారి కార్యకలాపాలపై ఆధారాలను ఏసీబీకి అందజేస్తున్నట్టు రంగనాథ్‌కు దగ్గర వర్గాలు చెబుతున్నాయి. దీని ఫలితంగా పలు ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు, దర్యాప్తులు వేగం పుంజుకున్నాయి. చెరువుల కబ్జాలు, రికార్డుల ట్యాంపరింగ్, అక్రమ అనుమతులు, బినామీ పెట్టుబడులు వంటి అంశాల్లో వెలుగులోకి వస్తున్న ఆరోపణల నేపథ్యంలో, హైడ్రా రంగనాథ్ ఇప్పుడు "చెరువుల కాపరి"గా మాత్రమే కాదు, ఏసీబీకి సమాచారం అందించే కీలక వ్యక్తిగా కూడా మారుతున్నారని మాట వినిపిస్తోంది.

## తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్, గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ సమీక్ష

**హైద్రాబాద్, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



ప్రజా భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి తెలంగాణ రైజింగ్%-%2047 విజన్ డాక్యుమెంట్, గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర దీర్ఘకాల అభివృద్ధి దిశను నిర్దేశించే ఈ విజన్ డాక్యుమెంట్‌ను మరింత సమగ్రమైనది, ముందుచూపుతో కూడినది, గ్లోబల్ పోటీ సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా మెరుగుపరచాలని సీఎం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వామ్యం కావాలన్న ఉద్దేశంతో, దీనిని డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంచి పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి దిశపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు సేకరించాలనే దృష్టితో ఈ నిర్ణయం తీసుకున్నారని అధికార వర్గాలు తెలియజేశాయి. దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశంలో తెలంగాణ సామర్థ్యం, అభిలాష, వ్యూహాత్మక ప్రాధాన్యతను ప్రపంచ వేదికపై బలంగా ప్రతిపాదించాలన్న ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రూపుదిద్దుకోవాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర పెట్టుబడి అవకాశాలు, నూతన ఆర్థిక దిశ, భవిష్యత్ పరిశ్రమల వ్యూహంపై ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా సమ్మిట్‌ను రూపొందించాలని ఆయన సూచించారు. సమీక్ష అనంతరం సీఎం, ఉప ముఖ్యమంత్రి కలిసి ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన సమ్మిట్ వార్ రూమ్‌ను సందర్శించారు. సమ్మిట్ సిద్ధతలు, కార్యాచరణ ప్రణాళికలు, విభాగాల వారీగా జరిగిన పురోగతిని అధికారులతో కలిసి వివరంగా పరిశీలించారు. ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రివర్యుల సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్ హోంగార్డుల కీలక సేవలు

**900 వందల మందికి పైగా సిబ్బంది వివిధ విభాగాల్లో విధులు**

**రాష్ట్రవ్యాప్తంగా హోంగార్డుల గళం బలంగా**

**సేవలకు గుర్తింపు, న్యాయం కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**వరంగల్, 5 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో హోంగార్డు వ్యవస్థ ఆవిర్భావ దినోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల హోంగార్డుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఎన్నో దశాబ్దాలుగా శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, తమ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదనే భావన వారికి ఉంది. గత ప్రభుత్వాలు తమ సమస్యలపై తగిన శ్రద్ధ చూపలేదని వారు పేర్కొంటూ, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమపై న్యాయం చేస్తుందనే ఆశాభావంతో డిమాండ్లను బలంగా వినిపిస్తున్నారు. ముఖ్యంగా 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. విధుల్లో మరణించిన లేదా అనారోగ్యానికి గురై పనిచేయలేని హోంగార్డుల కుటుంబాలు తీవ్రమైన కష్టాల్లో ఉన్నందున కారుణ్య నియామకాలు వారి కుటుంబాలకు ఆధారం అవుతాయని తెలిపారు. అలాగే ప్రమాదాలు, రాత్రిపూట పహారా, అత్యవసర స్పందన, మానసిక ఒత్తిడులు వంటి పరిస్థితులు తరచూ ఎదుర్కొనే తమకు సర్వులకు హెల్త్ కార్డులు జారీ చేయడం అత్యవసరమని హోంగార్డులు స్పష్టం చేస్తున్నారు. వైద్య ఖర్చులు భారీగా పెరిగిపోతున్న నేపథ్యంలో ఆరోగ్య భద్రత లేకుండా డ్యూటీలు నిర్వహించడం కష్టమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కోసం రాష్ట్ర స్థాయిలో హోంగార్డు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సి మరియు డి గ్రేడ్ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా, వైద్య సాయం, పండుగల సాయం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని వారు కోరుతున్నారు. సీనియారిటీ ప్రాతిపదికన గుర్తింపు ఇవ్వడం, అనుభవజ్ఞులైన హోంగార్డులకు ఉన్నత బాధ్యతలు అప్పగించడం తమ సేవలకు గౌరవ సూచికమవుతుందని వారు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హోంగార్డుల సేవలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలను కలుపుకోని ఈ కమిషనరేట్‌లో ప్రస్తుతం 900 మందికి పైగా హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు. అందులో 660 మంది లా అండ్ ఆర్డర్ విభాగంలో పహారా, నిఘా, స్టేషన్ లెవెల్ డ్యూటీలు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి బాధ్యతలు నిర్వహిస్తుండగా, 100 మంది ట్రాఫిక్ విభాగంలో వాహన నియంత్రణ, ప్రమాదాల నిర్వహణ, ట్రాఫిక్ క్లీరెన్స్ పనుల్లో పాల్గొంటున్నారు. 150 మంది డ్రైవర్లుగా ఉన్నతాధికారుల వాహనాలు, ప్రత్యేక బృందాలు, ఆపరేషనల్ యూనిట్లకు సేవలందిస్తున్నారు. మిగతా సిబ్బంది రికార్డు నిర్వహణ, డేటా హ్యాండ్లింగ్, నిఘా కార్యకలాపాలు, ప్రత్యేక ఆపరేషన్లు, భద్రతా ఏర్పాట్ల వంటి పలు కీలక పనుల్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదనంగా సీడబ్ల్యూసీ, ఆర్టీఏ, ట్రాన్స్‌కో, ఎండోమెంట్స్ వంటి అనుబంధ విభాగాల్లో 160 మంది వరకు హోంగార్డులు విధులు నిర్వహిస్తూ పరిపాలనా సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నుంచి అత్యవసర పరిస్థితుల్లో స్పందన వరకు హోంగార్డులు పోలీస్ శాఖకు అవిభాజ్య భాగస్వాములుగా ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. తమ సేవలకు సరైన గుర్తింపు రావడం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, ప్రమోషన్ అవకాశాలు లభించడం ద్వారా మాత్రమే హోంగార్డుల సమస్యలు నిజంగా పరిష్కార మార్గంలోకి వస్తాయని వారు భావిస్తున్నారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు హోంగార్డుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని రాష్ట్రవ్యాప్తంగా హోంగార్డులు ఆకాంక్షిస్తున్నారు.



## గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే



తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?



ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిపుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు



చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# ఆకాశమంత పరిజ్ఞానవంతుడు అంబేద్కర్







**నేడు అంబేద్కర్ వర్ధంతి**
**అసాధారణ ప్రతిబావంతుని ఆరాధించు కోవాలి**
**ప్రపంచం గర్వించే పుస్తకాలలో భారత రాజ్యాంగం మొదటిది**
**రాజ్యాలు మార్చబడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిందే**
**ప్రపంచ దేశ పునఃనిర్మాణాలలో కీలక పాత్ర పోషిస్తున్న భారత రాజ్యాంగం**
**అంబేద్కర్ ఆశయం కన్నా గొప్ప లక్ష్యం దేశంలో ఏది లేదు**
**స్వార్థ నిస్వార్థాలను పక్కనపెట్టి ముక్తకంఠంతో భారత రాజ్యాంగాన్ని జపిద్దాం**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

భారతదేశ పరిరక్షణ కోసం దిశా నిర్దేశ మార్గాలను సిద్ధపరచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించుకోవడంలో భారతదేశ రక్షణతో పాటు రాజకీయ నాయకుల గొప్పతనం దాగి ఉందని చాటి చెప్పాలంటూ డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు.పాలకులు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో దేశ ప్రజలే రక్షణ కవచముల నిలుస్తున్నారని గర్వపడ్డారు.పాలకులకు అనుగుణంగా ప్రభుత్వాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా భారత రాజ్యాంగంలోని పలు అంశాలను మార్చుకుంటూ ప్రభుత్వాలు పరిపాలనలను కొనసాగిస్తున్నప్పటికిని దేశం మొత్తం ఒకే తాటిపై నడవాలనే స్ఫూర్తిని కల్పించినది మాత్రం భారత రాజ్యాంగమేనని కొనియాడారు. అలాంటి భారత రాజ్యాంగాన్ని పలు సందర్భాల్లో అవమాన పరుస్తూ భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను బహిరంగంగా విమర్శిస్తూ సత్య దూరమైన అంశాలను అసత్యమైన అంశాలను దేశంలో బలవంతంగా ప్రజలపై రుద్దడం కోసం విపరీతమైన కుట్రలు సాగుతున్నాయని వాటన్నిటిని తిప్పి కొట్టడం కోసం పార్టీలతో ప్రమేయం లేకుండా దేశంలోని బహుజనవాదులు రాజ్యాంగ రక్షణ కర్తవాదులు ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ముందుకు సాగుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోగలిగిన నాడే రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన వాళ్లను అవుతామని తేల్చి చెప్పారు.ప్రస్తుతం దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో పాటు ఎన్నికల నియమావళి భారత రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా సాగుతుందని దానిని ఉన్నత స్థాయిలో దేశ ప్రజలు గమనించాలని కోరారు.

# జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్ధానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.





## మూడు రోజుల కస్టడీకి ఐబొమ్మ రవి.. బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఐబొమ్మ వెబ్‌సైట్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రవిని మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సైబర్ క్రైమ్ పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. పోలీసులు రవిపై మొత్తం నాలుగు కేసులు నమోదు చేయగా, ఒక కేసులో కస్టడీ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. మిగిలిన మూడు కేసులకు సంబంధించి ఒక్కో కేసుకు ఒక్కో రోజు చొప్పున మూడు రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం, సోమవారం, మంగళవారం సైబర్ క్రైమ్ పోలీసులు రవిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. ఈ కేసు విచారణలో మరిన్ని కీలక విషయాలు రాబట్టాల్సి ఉందని పోలీసులు కోర్టుకు నివేదించారు. పోలీసుల వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం కస్టడీకి అనుమతి మంజూరు చేసింది. మరోవైపు, రవి తరఫు న్యాయవాదులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలను సోమవారం వింటామని కోర్టు తెలిపింది.

## పెళ్లయిన నాలుగో రోజే సెట్స్‌లో సమంత..

### బ్రేక్ తీసుకోకుండా షూటింగ్




స్టార్ హీరోయిన్ సమంత ఇటీవల దర్శకుడు రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నెల 1న వీరి వివాహం జరిగింది. అయితే, పెళ్లి తర్వాత పెద్దగా విరామం తీసుకోకుండా సమంత వెంటనే తన పనిలో నిమగ్నమయ్యారు. పెళ్లయిన నాలుగో రోజే ఆమె తన కొత్త సినిమా షూటింగ్‌లో పాల్గొన్నారు. తాను నటిస్తున్న 'మా ఇంటి బంగారం' సినిమా చిత్రీకరణను ప్రారంభించినట్లు సమంత సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. మేకప్ రూమ్‌లో తన హెయిర్ స్టైలింగ్ చేస్తుండగా తీసిన ఫొటోను పంచుకుంటూ.. "లెట్స్ గో #MaaIntiBangaramµµ అని క్యాప్షన్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం ఈ సినిమా ముహూర్తపు పూజకు సంబంధించిన ఫొటోలను కూడా ఆమె షేర్ చేశారు. ఈ కొత్త ప్రయాణానికి అందరి ఆశీస్సులు కావాలని కోరారు. సమంత, రాజ్ నిడిమోరు గతంలో విజయవంతమైన వెబ్ సిరీస్ 'ది ఫ్యామిలీ మ్యాన్ 2'కి కలిసి పనిచేశారు. ఇటీవల ఓ క్రీడా కార్యక్రమంలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో వారి మధ్య ప్రేమాయణం సాగుతోందంటూ ప్రచారం జరిగింది. ఆ ఊహాగానాలకు తెరదించుతూ వీరిద్దరూ పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో రాజ్ నిడిమోరు.. సమంత గురించి మాట్లాడుతూ ఆమె పని పట్ల చూపే అంకితభావాన్ని ప్రశంసించారు. సమంతను ఆయన సరదాగా "ప్రాపర్ నెర్డ్" అని, పుస్తకాల పురుగు అని వర్ణించారు. సమంత గతంలో నటుడు నాగ చైతన్యను వివాహం చేసుకుని, 2021లో విడిపోయిన సంగతి తెలిసిందే.

## 'అఖండ 2' వాయిదాపై సురేశ్ బాబు క్లారిటీ..

### అసలు విషయం చెప్పిన నిర్మాత



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'అఖండ 2: తాండవం' సినిమా విడుదల అనూహ్యంగా నిలిచిపోయింది. ఇవాళ థియేటర్లలోకి రావాల్సిన ఈ చిత్రం ఆగిపోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. సినిమా విడుదల వాయిదాపై సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు చెలరేగుతున్న వేళ, ప్రముఖ నిర్మాత సురేశ్ బాబు దీనిపై స్పందించి అసలు కారణాన్ని వెల్లడించారు. 'సైక్ సిద్ధార్థ' సినిమా ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. 'అఖండ 2' వాయిదాకు పూర్తిగా ఆర్థికపరమైన సమస్యలే కారణమని స్పష్టం చేశారు. "డబ్బుల విషయాలు బయట చర్చించాల్సిన అవసరం లేదు. ప్రేక్షకులకు సినిమా చూడటమే ముఖ్యం తప్ప, ఈ వివరాలు ఎందుకు?" అని ఆయన అభిప్రాయపడ్డారు. మూవీపై వచ్చే ఎటువంటి రూమర్లను నమ్మవద్దని ఆయన సూచించారు. ఇలాంటి ఫైనాన్స్ సమస్యలు ఇండస్ట్రీకి కొత్తేమీ కాదని, సరైన ప్రణాళికతో వీటిని అధిగమించవచ్చని సురేశ్ బాబు తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్, ఫైనాన్స్ వ్యవహారాలు చూస్తున్న ఈరోస్ ఇంటర్నేషనల్‌తో సెటిల్‌మెంట్ల కోసం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ఆర్థికపరమైన అడ్డంకులు తొలగిపోయిన వెంటనే, సినిమా కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.



# దేవుడితో గొడవ...

## ఆసక్తికర అంశాలు వెల్లడించిన భాగ్యశ్రీ భోర్సే

యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే తన వ్యక్తిగత విశ్వాసాలు, దైవచింతనకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. చిన్నతనంలో తనకు ఏదైనా కష్టం వస్తే దేవుడినే తన తండ్రిగా భావించి ఆయనతో పోట్లాడేదాన్నని, కానీ ఇప్పుడు ఆ దేవుడి నిర్ణయాలనే పూర్తిగా విశ్వసిస్తున్నానని తెలిపారు. శుక్రవారం నాడు ఓ ఆలయంలో ప్రశాంతంగా ఉన్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. "నాకు గుర్తుంది.. చిన్నప్పుడు జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా నేను చేసే మొదటి పని దేవుడితో గొడవపడటమే. ఆయనే నా తండ్రి అన్నట్లు ప్రతీసారి ప్రశ్నించేదాన్ని. కానీ ఇప్పుడు నేను ఓ దశకు చేరుకున్నాను. నాకేది మంచిదో ఆయనకు కచ్చితంగా తెలుసని ఇప్పుడు నేను నమ్ముతున్నాను" అని తన పోస్టులో ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆమె కెరీర్ పరంగా మంచి విజయాలు అందుకుంటున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల భాగ్యశ్రీ నటించిన 'కాంత', 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రాల్లో ఆమె నటనకు విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన పీరియడ్ డ్రామా 'కాంత'లో ఆమె పోషించిన కుమారి పాత్రకు విశేషమైన స్పందన లభించింది. ఈ సినిమా విజయంపై ఆమె మాట్లాడుతూ, కష్టపడితే కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. నటుడు రానా దగ్గుబాటిని తన గురువుగా అభివర్ణిస్తూ, "మొదటి రోజు నుంచి నాకు మద్దతుగా నిలిచిన రానాకు ధన్యవాదాలు. మీరు నిజమైన స్నేహితుడు, మంచి వ్యక్తి. ఈ ప్రయాణంలో మీరు నా గురువుగా ఉండటం నా అదృష్టం. మీ మార్గదర్శకత్వం లేకపోతే నేను ఇది చేయగలిగేదాన్ని కాదు" అని తెలిపారు. ఇక తన సహనటుడు దుల్కర్ సల్మాన్‌ను ప్రశంసిస్తూ, "ప్రియమైన దుల్కర్, మీరు నిజమైన 'నడిప్పు చక్రవర్తి'. మీ పక్కన నటించడం గొప్ప అనుభూతి. ప్రతీ ఫ్రేమ్‌లో మీరు అద్భుతంగా కనిపించారు. నటుడిగా మా అందరికీ మీరు ఒక స్ఫూర్తి" అని ఆమె పోస్టులో పేర్కొన్నారు.